The First Telugu Bi-Weekly in Andhra Desa and the only Telugu Newspaper
for H.E.H. The Nizam's Dominions

గోలకొండ పత్రిక

GOLKONDA PATRIKA

HYDERABAD-DN. Monday 27-5-1935

౧౦౩(౯)

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

సంపుటము ౧౦	త్రూపుబజారు, హైదరాబాదు (దక్కన్)	౬ రూపాయలు
సంచిక ౬	శ్రీ యువనామ సం॥ వైశాఖ బ॥ ౧౦ సోమవారము ౨౧—౮—౧౩౪౪ ఫ.	సం॥ చందా

దక్కన్ విద్యాసంఘము పునహ్

స్వర్ణోత్సవ సమారంభము

(ఒక విద్యాభిమాని)

పుణేపట్టణములోని సువిఖ్యాత విద్యాసంఘము యొక్క స్వర్ణోత్సవము గతమాసమున ౧౧ ఏప్రిలు ౧౯౩౫ వ తారీఖున [illegible] జరిగినది. [illegible] సంఘము యొక్క చరిత్ర గోలకొండ పత్రికా పాఠకులలో చాలమందికి తెలిసి యుండదని తలంచి [illegible] సంక్షిప్తముగా ఈ వ్యాసము వ్రాయుచున్నాను.

నేటికి ౫౫ సంవత్సరముల క్రిందట అనగా ౧౮౮౦ సం॥ జనవరి ౧ వ తారీఖున పుణేపట్టణమునందు నూతనాంగ్ల పాఠశాల (New English School) అను పేరుతో ఉన్నత పాఠశాల (High School) ౩౫ గురు విద్యార్థులతో స్థాపింపబడినది. దీని స్థాపకులప్పుడు, ధనవంతులు కాని విద్యావంతులు. దేశమున, చౌకగా, సులభముగా ఉన్నతవిద్యను జనులలో వ్యాపింపజేయవలయుననుటయే వారి సంకల్పము. అప్పుడు ప్రభుత్వమువారు నడుపుచుండిన స్థానిక పాఠశాలలలో ప్రవేశించు విద్యార్థులకు వ్యయమధికమగుటచే లాభము పొందువారి సంఖ్య స్వల్పముగనుండెను. ప్రభుత్వ పాఠశాలలలో గొప్పజీతములు గల ఉపాధ్యాయులు పెక్కుమందియుండుటయు ముఖ్యకారణములుగా నుండుటవలనను, ఉన్నతవిద్యను గోరువారు ఎక్కువ ధనము వ్యయము చేయుటకు సంసిద్ధులుగానుండవలసియుండెను. పాశ్చాత్య నాగరికతానుసారము అట్టి పాఠశాలలలో ఆడంబరము నుండుటవలనను, ఉన్నతవిద్య సాధారణ మధ్యతరగతివారికి అందుబాటులో లేనిదయ్యెను. అందుచేత ఈ పాఠశాలను స్థాపించిన మహాశయులు తమ్ము [illegible] లగో [illegible] ఉన్నత విద్యావిభూషితుల స్వార్థత్యాగబుద్ధి వి [illegible] నూతనాంగ్ల పాఠశాలయను మందిరమును నిర్మించియుండిరి. దీని స్థాపకులు ముగ్గురు; ౧. విం. శి. చిప్లూణ్కర్ ౨. వి. కే. చిప్లూణ్కర్ ౩. బి. జి. తిలకు. [illegible] మహాశయుడు తరువాత భారతవర్షము యొక్క రాజకీయరంగమున ముఖ్యస్థానము నాక్రమించిన మహావ్యక్తి [illegible] వలయునా?

ఈ పాఠశాలాస్థాపకులు తమ ఉద్యమమును దక్కను విద్యాసంఘము (Deccan Education Society) అను పేరుతో [illegible] తరువాత [illegible] ఈ సంఘము [illegible] పాఠశాలలను స్థాపించుటకై [illegible] దేశమున్నిర్వహింపబడిన [illegible] ప్రభుత్వ [illegible] రాష్ట్రములనుసరించి నడుపబడు పాఠశాలలను, కాలేజీలను వివిధప్రదేశములందు స్థాపించి విద్యనుపదేశించుట [illegible] సంఘము యొక్క ఉద్దేశము. [illegible] క్రమముగా ఈ సంఘము యొక్క కార్యక్రమము [illegible] రకరకములుగా విస్తరించుచు దీనిపైకాల్యము ఈ క్రింది యంకెలవలన తెలియగలదు.

దక్కను విద్యాసంఘము యాజమాన్యమునక్రింద ఇప్పుడు ౨ సంపూర్ణములగు కాలేజీలును, ౭ ఉన్నత పాఠశాలలును, ౧ ప్రాథమిక పాఠశాలయుకలవు. యీ విద్యాసంస్థలందు నేటికి విద్యాలాభము పొందుచున్న విద్యార్థుల సంఖ్య ఆరువేలకుమించియున్నది. వీనియందలి విద్యాభ్యాసము పూర్తిచేసికొని వెడలిన విద్యార్థుల సంఖ్య డెబ్బదివేలు. వీరు దేశములోని వివిధప్రాంతములలో వ్యాపించియున్నారు. ఉద్యోగములు, వ్యాపారములందు ప్రవేశించి మాతృదేశమునకు ఉపకారము [illegible] వినాదించుచున్నారు. ఇప్పుడీ సంఘముక్రింద ఉన్న సంస్థల మందిరములు, మొత్తము విలువ [illegible] లక్షల రూపాయలును, గ్రంథాలయములు, విద్యాబోధక సాధనములు, ఫర్నిచరు మొదలగువానివిలువ ౬ లక్షలయాభైవేల రూపాయలు. ఈ ఉపాధ్యాయుల సంఖ్య ౨౫౦. సంఘకార్యనిర్వాహకులగు ప్రజలవలన వసూలుచేయబడిన విద్యావిషయకవ్యయము అనగా ఇప్పుడు ఆదాయము [illegible] మొత్తము ౩ లక్షల ఏబదివేల రూపాయలు! ౩౫ గురు బాలురతో ప్రారంభించబడిన నూతనాంగ్ల పాఠశాలయను, నేడెట్టి తారతమ్య మెంతయోగమునుపడగియున్నది!

ఇంతగొప్పదికాలమున నిట్టి మహోన్నతస్థితికి కారణముల సంగ్రహముగ తెలుపుటయే ఈ వ్యాసము యొక్క ముఖ్యప్రయోజనము; ఇట్టి సంఘము వారు ప్రకటించిన నివేదకనుబట్టి యూహించినచో కారణములు రెండు: (౧) విద్యార్థుల స్వార్థరహితమగు సేవ (౨) ధనాధికులదాతృత్వము అభిమానము. మొదటిది: ఈ సంఘసంబంధమగు సంస్థలకు యావజ్జీవ సభ్యులు (Life Members)గా గొప్పగొప్ప విద్యాంసులు ఉపాధ్యాయులుగ ఉపదమ్ముల [illegible] ప్రవేశించిరి. యావజ్జీవసభ్యులు [illegible] సంవత్సరములవరకు సేవచేయుటకు సిద్ధపడి పనిచేయవలసియుండెను. గోపాలకృష్ణగోఖలే రఘునాథపురుషోత్తమ పరాంజపే మున్నగు ప్రసిద్ధులు [illegible] విద్వాంసులు. జీతములు [illegible] ప్రభుత్వోద్యోగములలో [illegible]

జీవితములోని అత్యుత్తమకాలమును ఈ పవిత్రకార్యమునకై యర్పించిరి. రెండవది గొప్పదాతలు సంస్థాపకులు. ఈ దాతృత్వము [illegible] సంఘము [illegible] [illegible] చిరకీర్తి [illegible] అట్టివారిలో మొట్టమొదట పేర్కొనదగినవారు, కొల్హాపుర సంస్థానాధీశులగు శ్రీ సాహు ఛత్రపతి మహారాజు. ఈ యన హిందూదేశ చరిత్రమున కొంతకాలము [illegible] ఛత్రపతి శివాజీమహారాజా యొక్క వంశీయుడు. ఈయన [illegible] సంఘము [illegible] [illegible] సంస్థానాధీశులు పురస్కృతులు. ఈ సంఘము [illegible] ప్రోత్సహించిన మహారాజుల [illegible] [illegible] సంస్థానాధిపతి [illegible] ఇచ్చెను. [illegible] రాంజీ సంస్థానాధీశుడు [illegible] వేలిచ్చెను [illegible] కాలేజీ [illegible] [illegible] సంస్థానాధిపతి [illegible] వేలు [illegible] సంవత్సరములలో మహోన్నతము [illegible] కాలేజీకి [illegible] [illegible] ఛత్రపతి మహారాజా [illegible] అనుగ్రహించెను. ఈ సంఘము యొక్క యాజమాన్యమున స్థాపింపబడిన సంస్థలకు యీ తమ్ముల సభ్యులగు [illegible] [illegible] భవనమును ౬ వేల రూపాయల [illegible] [illegible] రూపాయలిచ్చెను. [illegible] ౧౦ వేలు విలువగల మందిరము నర్పించెను: బొంబాయి రాష్ట్రీయ ప్రభుత్వమువారును [illegible] మంజూరు [illegible] [illegible] ౧౫ వేలరూపాయలు [illegible] వాడియా యను పార్సీ మహాశయుడు తన తల్లి స్మరణీయార్థము గ్రంథాలయభవనము నిర్మించుటకు ౧ లక్ష ౨౦ వేల రూపాయల దానము చేసినాడు. [illegible] భాండాగారమున ౩౦ వేలవివిధవిజ్ఞానప్రతిపాదకములగు గ్రంథరాజములు కలవు. ఈ మందిరమున [illegible] [illegible] గా [illegible] అనుభవైక వేద్యము!

పుణేవంటి జిల్లానగరములో నింతటి మహాసంస్థ అభ్యుదయమును, ఇట్టి మహాత్యాగులగు విద్యాధికులు కార్యభారము వహించుటయు, ధనవంతులు ఇంతటి యౌదార్యముతో సంస్థను పోషించుటయు ఆ ప్రాంతము వారి యదృష్టమని చెప్పవచ్చును.

దేశీయరాజ్యములన్నిటికి నాయకమణియని ప్రశంసింపదగు హైదరాబాదునగరములోని విద్యాధికులకును, ఇచ్చటి ధనాధికులగు సంస్థానాధిపతులకును, దక్కను విద్యాసంఘము బోధించగలుగు పాఠము ఏదైనకలదా?

రాష్ట్రాంధ్ర యువకుల కర్తవ్యములు

నందూరి వేంకట కృష్ణమాచార్యులు గారు

ప్రపంచములో జనసంఖ్యయందును విస్తీర్ణములోను ఆంధ్రులకంటె తక్కువగా నున్నవారు స్వతంత్ర రాష్ట్రములుగా ఉన్నారు కాని ఆంధ్రులకాభాగ్య మింతవరకు పట్టలేదు. ఇప్పటికి దాదాపు ముప్పదిసంవత్సరాలనుండి ఆంధ్రోద్యమము నడచుచున్న నలాభము లేకపోయింది పైగా ఆర్థికముగాను వైశాల్యములోను మనతో పోల్చటానికవీలులేని ఉత్కళులకు, సింధుదేశస్థులకు ప్రత్యేకరాష్ట్రములు లభించనున్నవి.

ఉన్న మూడుకోట్లఆంధ్రులలో తొబ్బదిలక్ష లమందికన్న దమహారాష్ట్రులతో కలిసి యున్నారు. మిగిలినవారు అరవ మళయాళకన్నడములతో కలపోయబడియున్నారు.

రెండుభాగాలవారికి రాకపోకలు తక్కువగుటవల్ల ఒకరిసంగతి యింకొకరికే మాత్రం తెలియుటంలేదు. బెజవాడప్రాంతాలవారు కాకతీయసీమాంధ్రుల (నిజామాంధ్రుల) గురించి చాల విచిత్రాభిప్రాయములు కలిగియున్నారు. నిజాం రాష్ట్రమంతా ఉర్దూమయమని ఇక్కడ తురకలుతప్ప యింకెవ్వరులేరని వారభిప్రాయం. పరిహాద్దులనున్న తోడియాంధ్రులగురించిపిచ్చిగా మాట్లాడినందులకు నాకొక పెద్దమనిషిమీద కోపంవచ్చి "నిజాంరాష్ట్రములోనిమనుష్యులు కాళ్లమీద కాకచేతులమీద నడుస్తున్నారనుకుంటున్నారా", అని మందలించవలసివచ్చింది. ఇంతామాస్తె బెజవాడకు చెన్నపట్నంకంటె హైద్రాబాదే దగ్గర. అక్కడివారికి చెన్నపట్నంలో తెలియనిస్థలంలేదు. తప్ప వారిది పూర్తిగా మాత్రంలేదు, నిత్యజీవితం చెన్నపట్నం వారితో వారికున్నంతవని నిజాంరాష్ట్రంతో వారికిలేదు.

ఇక యిక్కడివారిసంగతి కూడా యింతే. వీరు ప్రక్కనున్న సోదరులతోగాని వారినెదుర్కొను సమస్యలతోగాని తమకేమాత్రం సంబంధంలేదని తలుస్తున్నారు. సర్కారునౌకరీలన్న మోహంఎక్కువఅగుచున్న దేకాని సడలటంలేదు స్వభాషాభిమానము స్వభాషాభివృద్ధికొరకు పాటుపడుట చాలతక్కువగానున్నది. ఎంతసేపు రాజభాషయైన ఉరుదూమాటయే! తండ్రులు పిల్లలకువ్రాయునప్పుడు ఉరుదూలోనే వ్రాయుదురు. ౦ంఖ్యసులో యితరభాషల మాట్లాడువారు తెనుగన్న యేదోయొక అడవిభాషయనుటచేతనెట్టిదెబ్బలతులభింధ్రులలో భాషాభిమానమెంతమాత్రమున్నదో, సారస్వతాభివృద్ధి యెంతకలదో, ఆంధ్రనగరము హైద్రాబాదునందు వారికి వారిమాతృభాషయగు తెలుగునకు పలుకుబడి యెంతగలదో తెలియగలము. ప్రక్కనున్న తెనుగు వారితో జరుగుచున్న సారస్వతాభివృద్ధిని సంఘసంస్కరణోద్యమములనుగమనించి అనుసరించినప్పటికి పోతన్న పుట్టినయీభూమి, కాకతీయసామ్రాజ్యలక్ష్మీనృత్యమాడినయీనేలగడ్డ అట్టిదుర్దశలో ఉండెడిదికాదు.

ప్రస్తుతస్థితి అది. అదియిట్లే ఉండాలనిగాని పాలునవనిగాని అనుకొనే తెనుగాంధ్రు లెవ్వరూ ఉండరనుకుంటాను. అట్టివారుంటే వారినికూడ మునలివారితోచేర్చి నమస్కరిస్తాను. పూర్వాచారపరాయణులుకూడ యథాస్థితిజూచి కంటతడిబెట్టకుండా ఉండగలరా? ఆంధ్ర భారత భాగవత రామాయణాదులు మూలబడిపోగా ముందుకురావలసినవారు దేశశ్రేయస్సుకొరకు తంటాలుపడవలసిన తెనుగాంధ్రులు విమత భాషావేశ వివశీకృతులై పోతుంటే చూడగలరా? చూచి ఊరకుండగలరా?

అయితే—

ఇక తెనుగాంధ్రులకర్తవ్యమేమిటి? ఆంధ్రదేశమన్న కృష్ణా, గోదావరి మున్నగు పదునాలుగుజిల్లాలేకాదని ఓరుగల్లు మున్నగు యెనిమిది జిల్లాలుకూడకలిసిన యిరువదిరెండుజిల్లాలు దాదాపు మూడుకోట్లప్రజలుగల భూభాగమని తాము మొదట గ్రహించి తదితరములకు అనగా ఇక్కడివారికి అక్కడివారికి విశదంచేయాలి.

అక్కడివారికి ఇక్కడివారికి మధ్య ఉన్నా మనుకొనుచున్న అడ్డుగోడలు అసలులేవని అట్లా ఉన్నాయనుకొనుట అస్వాభావికమని దౌర్బల్యచిహ్నమని గుర్తించాలి.

సారస్వత సాంఘిక ఆర్థికోద్యమములలో అక్కడివారు ఇక్కడివారు చేతులుకలిపిపనిచేయునట్లు చూడాలి. ఆంధ్రరాష్ట్ర సభలకిక్కడకూడ శాఖలనేర్పాటుచేసుకొని వాటిసమావేశములకు ప్రతినిధులపంపాలి. అట్టివాటిని యిక్కడ సమావేశముకొఱకు ఆహ్వానించాలి.

ఆంధ్రులకు నగరములేదని దిగులుపడుచున్నఆంధ్రులకు హైదాబాదు ఆంధ్రనగరమే యని యీనగరమందలి ప్రజలలో ఆంధ్రులే అధికసంఖ్యాకులని యిదియొక ఆంధ్రజిల్లామధ్య తెలియచెప్పాలి.

ఎట్టికష్టాలనైనాఎదుర్కొని ఆంధ్రైక్యతాభావనిర్మాణమునకు ప్రచారంచెయ్యాలి.

అలసతకు, భోగలాలసతకు, నిరాశకు భయత్వానికి స్వస్తిచెప్పి —

భావిమానవుల హృద్వనంబులందు
కావ్యతేప యశోలతావి వర్ధనము గావించాలి.

యురూపమునుదాల్చుటకు కొన్ని వత్సరములైన పట్టగలదు ఒకతరము కాలమైనను పట్టవలెను కాని తరముకాలము ఒకజాతియొక్క జీవనమున పొడుగులనిపించుకొనదు.

దైవానుగ్రహమున మనదేశపువగు నీయుభయభాషలును మహోదారసంపన్నలగు గొప్ప రాజన్యుల పోషణమున నాటిలేని యభివృద్ధిగాంచి జాతీయజీవన వికాసమునకుతోడ్పడి అజరామరములై తమతమజనకులగు ప్రభువరేణ్యులయశోకాంతులను దిగంతములకు వ్యాపింపజేయుగలవని ఆశాపూరితములగు హృదయములు నమ్ముచులసియున్నది. ఇట్టి యుత్తమసంకల్ప ప్రేరితులగు ప్రభువత్తములు చిరకాలము సత్పరిపాలన మొనర్చి ఆయా భాషల వికాసమునకుముఖ్యులగుగాక!

హైదరాబాదు — ఇందూరు

దేశభాషలకొరకు ప్రయత్నించుచున్న ఇద్దరు రాజన్యులు

హిందూదేశములోని ౫౦౦ కంటెమించి యున్న సంస్థానాధిపతులలో దేశభాషలయభ్యుదయమునకై ప్రయత్నించుచున్న ఇద్దరు రాజన్యులు ఇప్పటిభారతవర్షమున తమకీర్తిచంద్రికలవెదజల్లుచున్నారు. వీరిద్దరిలో మొదటివారు మహాఘనతవహించిన మన మీరుఉస్మానలీఖాన్ ప్రభువరేణ్యులు, రెండవవారు ఇందూరు సంస్థానాధీశుడగు హోల్కారుమహారాజా. మొదటివారు ఉర్దూభాషకు దక్షిణదేశమున, ఆంధ్రమహారాష్ట్ర కర్నాటకులగు స్వీయప్రజలమధ్య చిరస్థాయికముగనీరమున ఉస్మానియా విశ్వవిద్యాలయమును నెలకొల్పస్థాపించియున్నారు. రెండవవారు, మాళవదేశమున మధ్యహిందూస్థానమందలి అనేకకోట్ల సంఖ్యగల హిందూభాష మాట్లాడుప్రజలమధ్య హిందీభాషకు విశ్వవిద్యాలయము నేర్పరచుకుతూహలమును ప్రకటించుచున్నారు. ఉభయులును హిందూదేశములోని గొప్పభాషలకు నూతనోజ్జీవనముకల్పించువారే. ఇరువురునుమహోద్దేశపూరితులే. ఇద్దరును భారతవర్షమునకంతటికి హిమాన్యభాషగా దలంపుదానికబట్టను గట్టు సంకల్పముగలవారే ఇరువురును సాహిత్యభాషావాఙ్మయము భారతవర్షీయనాగరికతను మ్రింగివేయకుండ సంరక్షితమొనర్ప దీక్షవహించినవారే. కనుక ఉభయులు బ వారి వారిప్రజలవలననేకాక అఖిలభారత ప్రపంచమువకును పూజార్హులుఅని చెప్పవలసియున్నది.

ఉర్దూభాష మహాఘనతవహించినట్టియు మహామేధావంతుడయినట్టియు మనప్రభువు వారికి స్వభాష. హోల్కారుమహారాజునకు హిందీ స్వభాషకాదు, వారిస్వభాష మహారాష్ట్రము. హిందీవారి ప్రజలభాష అనగాప్రజలలో అధికసంఖ్యాకుల మాతృభాష ఉర్దూభాషను ప్రోత్సహించుచున్నవారు మనరాష్ట్రములోని గొప్పగొప్ప అధికారధూర్వహులు, హిందీని ప్రోత్సహించుచున్నవారి నాయకుడు మహాత్యాగియగు గాంధీమహాత్ముడు. ఉర్దూవాఙ్మయాభ్యుదయమునకై ఎన్నుకొనబడిన కేంద్రము పరస్థలమనదగిన హైదరాబాదురాజ్యము, హిందీకిలభించిన కేంద్రము స్వస్థలము. హిందీ నభిమానించువారు ముఖ్యముగా హిందువులు, ఉర్దూనభిమానించువారు విశేషముగ మహమ్మదీయులు. ఉర్దూలిపి, లందలిశబ్దజాలములో నధికభాగము పరదేశీయము. హిందీలిపి అందలిశబ్దజాలము దేశీయము. ఉర్దూభాష అరబ్బీ,పారసీ, తుర్కీభాషల పరిణామస్వభావము. హిందీ సంస్కృతప్రాకృతభాష క్రమవికాస ఫలితము.

అయినను రెండుభాషలును భారతవర్షీయములేయనుట కెట్టిసంశయము నునులేదు. రెంటినిపోషించినవారిలో ఉభయమతస్థులగు హిందూమహమ్మదీయులు చేరియున్నారు. ఈఉభయమతములవారిబుద్ధివైభవము రెంటియందును ప్రతిఫలించుచున్నది. ప. ప. మ మన ప్రభువుగారి యౌదార్యఫలమున ఉరుదూవాఙ్మయమునకు [illegible] సంవత్సరములలో అపారమగువ్యాప్తిగాంచి [illegible] [illegible] [illegible]

జిల్లాల వార్తలు

బలుపాలగ్రామములో అగ్ని ప్రమాదము

(స్వ. వి.)

బలుపాల; ౧౬-౧౦-౪౪

బలుపాలయను గ్రామము మహబూబు అబాదు తాలూకాలో చేరినది. యీగ్రామములో ౨౫ ఆర్దిబెహస్తులో నీల్ వెలా ౧౯ తారీఖు రోజున పూట రెండు యిండ్లు కాలుచు ౨౭ ఆర్దిబెహస్తులో మాదిగవాడెములో ౫౦యిండ్లు కాలినవి. పశువులు, ప్రాణములకు యేమినష్టము కలుగలేదు. కాని, గింజలందాజా ౧,౦౦౦ రూపాయలవరకు నష్టము కలిగినది. యిదివరలో భగవంతుని అనుగ్రహమువలన మా పట్వారిగారు, పోలీసుపటేలుగారు, గోవిందయ్య బజారుగారు, రావూరి చినకోటయ్య, రామచంద్రయ్యగారు యింకా కొందరు పెద్దమనుష్యులు కలిసి బలపాలసమీపమునకున్న కొత్తదేవాలయములో పూజించిన ఆరాధుని పిలిపించి గ్రామము బాగుచేయించినారు. అక్కడినుంచి యేసంవత్సరముకూడా యేవిధమైనప్రమాదము లేక సుఖజీవులైయుండిరి. యిటీవలో భగవంతుని అనుగ్రహము తప్పి ౧౯ తీరు ౧౩౪౪ ఫసలు మంగళవారము సాయంత్రము గంటకు వక్షావాని యింటిలో నిప్పుపడి నడిపూటిలో సగము వరకు అనగా ౫౦యిండ్లు దహనము అయినవి. మనుష్యప్రాణములకు యేమినష్టము కలుగలేదు. కొన్ని పశువులు మరణించినవి. యిదివరలో కాలినవి యిప్పుడు కాలినవి మొత్తము ౧౦౦ యిండ్లు గింజలు పోయిన నష్టమయినది. మొత్తము వస్తువులు అందాజా అంచనా వేయగా రు. ౨౦,౦౦౦ వేల రూపాయలు నష్టము కలిగినది. యిప్పుడు ఎండలు మెండుగా వున్నందున పిల్లలు పెద్దలు చాల కష్టపడుచున్నారు. యింకా వీరి జీవనకష్టములను చెప్పుటవలనిగాదు. యిట్టి యాపన్నులైన పురజనులయొక్క కష్టము అరసి భగవంతుండె సంరక్షించుగాక.

పాఠశాలలయొక్క స్థితి

యీగ్రామమున పురాతనప్రాథమిక పాఠశాలకలదు. ప్రస్తుతమీబడిలో ౧౦౦ మందిపిల్లలున్నారు. యింతమందిపిల్లలకు యేం రామచంద్రయ్యగారు ఉపాధ్యాయుడు ఒకరే విద్యచెప్పుట చాల కష్టముగుచున్నది. ౧౩౪౨ సాలునుంచి యింకొక పంతులును పంపవలెనని కోరనాయిచేయుచున్నారు. పురజనులుకూడా ఎన్నియో దరఖాస్తులు యిచ్చినారు. కాని యింతకు యేమి మంజూరు చేయించలేదు. యిందు విన్నమునకు [illegible] శ్రద్ధవహించుటలేదు. యిన్నివిధముల చెప్పినను మంజూరు అగుచుండుటయేని మూడు సంవత్సరములనుంచి [illegible] యింతవరకు యేమియు [illegible] భగవంతుడు యెప్పుడు దయచూపునో [illegible] విద్యార్థుల కష్టములు నెరవేరునా?

దేవాలయము

యీగ్రామమందు మాదిగవాలయము తప్ప రెండవ దేవాలయము లేదు. ౨౫ తారీఖున గ్రామము కోలిన [illegible] యిప్పటివరకు [illegible] ప్రతిరోజు విచారము, సోమవారము, [illegible] దేవాలయములో అభిషేకము జరుగుచున్నది. రోజూన భజనజరుగుచున్నది.

కొత్తూరు గ్రామ రైతుల మొఱ

(ఒక విలేఖరి)

కొత్తూరు; ౧౫-౧౦-౪౪ ఫ.

నిజామాబాదుజిల్లాలోని ఆర్మూరు తాలూకాలో కొత్తూరుగ్రామము యొక్క గృహసంఖ్య ౪౦౦, జనసంఖ్య ౧౫౦౦. ఇక్కడి గ్రామోద్యోగులు పోలీసుపటేలు నర్సారెడ్డిగారు, మాలీపటేలు నారాయణరెడ్డిగారు, పట్వారి నరసింగరావుగారు, జంగ్లాతు [illegible] సయ్యదు [illegible]గారు.

ఇక్కడి పోలీసుపటేలుపై గ్రామస్థులు కొంత అభిప్రాయభేదముండి జంగ్లాతు మదద్గారుసాహెబువద్దను, నిజామాబాదు జిల్లా కలెక్టరువద్దను మొఱపెట్టుకొనిరి. జంగ్లాతు మదద్గారు సాహెబు గారుయిక్కడకు వచ్చి విచారణచేసిరి గాని ఆపనియు ముగియ లేదు. [illegible] జంగ్లాతువారు — [illegible]

అందులో నాయబ్ అమీను, పోలీసుపటేలు గ్రామము నుండి నాగటికి ఒకటికి ఒకరూపాయి పన్ను తీసుకొని అందుకు రసీదు తీసికొనుచున్నారనియు, పాడిపసులను అడవి అమ్ముకొనుచున్నారనియు — యిని [illegible] నేరములు చెప్పబడెను.

ఈ మొఱలకేదిఫలితము కలిగినదియు తెలియదు. మృగశిర సమీపమునకువచ్చినది. వ్యవసాయమునకు [illegible] నాగటిపన్ను కోరుచున్నారు. [illegible] అనుమతి పొందియున్నారు. అసలు జంగ్లాతు పోలీసుపటేలు యొక్క మట్టుకు గ్రామస్థులకు కొంత భయము. జంగ్లాతు మదద్గారుసాహెబు యింతవరకు పై చెప్పిన మొఱల విచారణ పూర్తిచేయకుండుట ఒకటేమి, యిక్కడి రైతులకు అనేకకష్టములు కలుగుచున్నవి. అందుచేయుడు వారికి [illegible] జంగ్లాతు నాజమాగారు పై పరలించినట్లు తెలియుచున్నది.

శ్రీ యువరాజుగారి మృగయా విహారము

బూర్గంపాడు ౧౪ తీరు ౪౪ ఫ:—

(స్వ. వి.)

మేజర్ జనరల్ నవాబ్ ఖాన్ ప్రిన్సు ఆజంజాబహాదురు ౨౯-౭-౪౪ తేదిని గురువారము వాల్చంచ విజయముచేసిరి. అచటనుండి నదీతీరమునకు సమీపమునన్న పెద్దపులిని వధించిరి. నా అరణ్యంలో ఆనందోత్సాహముగ కొంతకాలము గడిపిరి. ౧౯-౧౦-౪౪ తేదీవరకు పాలవంచయందుండిరి. పాలవంచ రాజాగారు శ్రీయువరాజవరేణ్యుని సందర్శించిరి. పాలవంచ పరగణారణ్యమునందు యీమూడు పులులు వేటాడబడినవి. ౨౧-౧౦-౪౪ బుధవారము నాడు పాలవంచనుండి నెల్లిపాక క్యాంపునకు పయనమైరి. మార్గమధ్యమున పాలవంచ తాలూకా ప్రధానస్థలమగు బూర్గంపాడునకు [illegible] రాజబాటపై అత్యున్నతమైన మూడు సుందరద్వారములు. విని మధ్యన పెద్దచలువపందిరి [illegible] నిర్మింపబడెను. ఆ పాఠ్యములు మౌనులపక్షము [illegible] నిర్మింపబడెను. యువరాజుగారు యచటనిలచి ప్రజాసమూహమునకు దర్శనమొసంగుటకు నన్నియు సౌకర్యములు కల్పింపబడెను. ఖైముల్లాఖాన్ సాహెబు [illegible] కె. రామకృష్ణారావుగారును యిమ్మందు పాలవంచకేగి యీదేశము [illegible] యీగ్రామమువజనులకు దర్శనమొసంగుటకు శ్రీయువరాజాగారి యనుమతి పొందిరి. సాయంకాలము నాలుగుగంటలకు శ్రీ యువరాజాగారు సపరివారసమేతులై పందిరిచెంతకు విచ్చేసిరి. పాఠశాలయందలి బాలురు మొదటనిలచి బాలభటులు అభివందనము సలిపిరి. [illegible] జాతీయగీతము శ్రావ్యముగ పాడిరి. ప్రజాసమూహము బారులుతీర్చి నిలచియుండెను. శ్రీయువరాజవరేణ్యునకు సుమదామములు సమర్పింపబడెను. అందరికి యువరాజసందర్శన భాగ్యము లభించెను. మోటారుకదలివెళ్లునప్పుడు "యువరాజావారు దీర్ఘాయువుగాక, యువరాజావారు జయముగాక" అను విజయధ్వానములు మిన్నుముట్టెను. మంటపద్వార, నిర్మాణకార్యమునకు వెంకటరామయ్యగారి కృషి ప్రశంసనీయము. అచటనుండి యువరాజాగారు నెల్లిపాక చేరి వెంటనే యొక పెద్దపులిని వధించిరి. గోదావరితీరమున నిర్మింపబడిన నెల్లిపాక క్యాంపు రమణీయదృశ్యముగనుండెను. మందువేసవి యందీప్రాంతమున ఉష్ణమధికము. నెల్లిపాక కరకగూడెము ప్రదేశములందు పులులు అనేకములు కలవు. ఎండలు తీవ్రముగా నుండుటచేత శ్రీయువరాజాగారు యక్కడ వనిని విరిచి నిలచిరి. ౨౭-౧౦-౪౪ తేదీనాడు శ్రీయువరాజాగారు నెల్లిపాకనుండి కరకగూడెము పయనమై చేసిరి. నెల్లిపాక ప్రాంతము అందు మూడుపులులును, కరకగూడెమునందు నాలుగుపులులును, శ్రీయువరాజాగారిచేత వేటాడబడెను. పాలవంచనుండి యిచ్చోటవరకు మొత్తము పదిపులులు శ్రీయువరాజవరేణ్యునిచేత వేటాడబడెను. [illegible] అధికారులు గ్రామోద్యోగులు మొదలగువారందరు [illegible] కర్తవ్యము అనుభవముగా నెరవేర్చిరి. అరణ్యవాటిక లెల్లయు బాగుచేయబడినవి. ప్రథమ తాలూకాదారులు ప్రస్తుతము పాలవంచ తాలూకా ప్రత్యేక [illegible] సర్వ్యాంత్రము ౧. నెల్లిపాక ౨. కరకగూడెం ౩. [illegible] "క్యాంపు" కార్యములు యేమాత్రమును శ్రద్ధాభక్తులతో నెరవేర్చిరి. యీరెండుస్థలములందును యేవిధమగు లోటుపాటులు కలుగనీయకుండా, తమసామర్థ్యమును ప్రదర్శించి ఉన్నతాధికారులను తృప్తిపరచిరి [illegible] అధికారులచేత [illegible] శ్రీయువరాజుగారు [illegible] క్యాంపు [illegible] శ్రీయువరాజుగారు [illegible] సర్వజనులకు [illegible] భగవంతుడు శ్రీయువరాజాగారిని సకలైశ్వర్యములతో [illegible] గిరక్షించుగాక!

దిక్కులేని శవములు

బీదుజిల్లాలో సప్తవైద్యనాథ దేవాలయముకద్ద నొక హిందూస్త్రీయు పడియుండుటగని రక్షకభటులు అరణవెనక రచెనది. వారికి తెలిసినది. విచారణ చేయుచున్నారు. ఇట్టిదే [illegible] లో నొక భిక్షుకుడు [illegible] విహారయించినవాడు [illegible] చెందినవారు తెలియదు [illegible] చున్నారు.

మహారాష్ట్రప్రాంత వార్తలు

అధికారుల పర్యటనలు

హా. ముఖ్య పోలీసు నాయకులు నవాబు [illegible] ఉస్మానాబాదుజిల్లా పర్యటన ప్రారంభించి జిల్లాలో ౫ రోజులుండి అటునుంచి బీదుజిల్లాపర్యటనకు వెళ్లినట్లు తెలియుచున్నది.

నాజిం సాహెబు బందోబస్తు గారు ఉస్మానాబాదుజిల్లా పర్యటనకు వెడలినటు భూములకొలతలు చేయుచున్నారని తెలిసినది.

ఆబ్కారియముహాశ్రాధ్యక్షులుగు [illegible]గారు ౧౯ తేదీనుంచి ఉస్మానాబాదుజిల్లా పర్యటనమునకు వెళ్లుచున్నట్లు [illegible] పత్రిక తెల్పుచున్నది.

ఉస్మానాబాదు కలెక్టరు మహాశయు శ్రీనివాసరావుగారిబదిలీ గుల్బర్గకు అయి అక్కడనుంచి రంగారావుగారు వచ్చినట్లు తెలియుచున్నది.

[illegible] ఇస్మాయిల్ [illegible] చెప్పుచున్నది.

మ॥ ఘ॥ వ॥ నిజాంప్రభువుగారి

పర్యటన

[illegible] తెలియుచున్నది.

హిందూప్రజలయెడ తుంబరి అత్యాచారము

[illegible] చేసిరి.

చక్రవర్తిగారి రజతోత్సవము

[illegible] జరిగినదని తెలిసినది.

హైదరాబాదులో కలరా

[illegible] తెలియుచున్నది. (మస్హర్)

స్థానిక వార్తలు

బుద్ధజయంతి

[illegible]

[illegible] జరిగియుండెను.

[illegible] చేయబడెను.

[illegible]

[illegible]

వివాహకట్నములు

[illegible] జరిపిరి.

[illegible]

[illegible] నిజాంప్రభువుగారి ఆజ్ఞలకొరకై [illegible] తెలియుచున్నది.

దక్కను మహారాణిగారి

ప్రయాణము

[illegible] తెలియుచున్నది.

యం. యస్. సి. తుది పరీక్షా ఫలితములు

[illegible]

[illegible]	[illegible]
[illegible]	..
[illegible]	[illegible]

యల్ యల్ బి. తరగతులు

[illegible] చెప్పుచున్నారు.

ఉద్యోగ విషయములు

[illegible]

[illegible]

ఎచ్. యస్. యల్. సి. పరీక్షా ఫలితములు



కడతేరిన విద్యార్థులపేర్లు

ఈ క్రింద ౧౯౩౫ మార్చిలో జరిగిన ఎచ్. యస్. యల్. సి. పరీక్షలో కృతార్థులైన వారి రిజిష్టరు నంబర్లును పేర్లును మార్కుల ననుసరించి మొదటి రెండవ మూడవ తరగతులు వరుసగా తెలుపబడుచున్నవి:—

ఉస్మానియా ఇంటర్మీడియేటు కళాశాల, ఔరంగాబాదు

[illegible]

* * * *

ప్రభుత్వ ఉన్నతపాఠశాల చాదర్ఘాట్

[illegible]

* * * *

ఉస్మానియా ఇంటర్మీడియేటు కాలేజి, గుల్బర్గా

[illegible]

* * * *

జాగీర్దారు కాలేజి, బేగంపేట

[illegible]

* * * *

మదర్సాఆలియా, హైదరాబాదు

[illegible]

* * * *

ఉస్మానియా ఇంటర్మీడియేటు కాలేజి వరంగల్లు

[illegible]

* * * *

వర్నాక్యులరు ఆదిహైస్కూలు

[illegible]

ఆల్ సెయింట్సు హైస్కూలు

[illegible]

బొలారం (కాయిర) హైస్కూలు

[illegible]

* * * * *

ధర్మవంత్ హైస్కూల్

[illegible]

* * * *

హిందూ హైస్కూల్, రాయచూరు

[illegible]

* * * *

ఇస్లామియా హైస్కూలు, సికింద్రాబాదు

[illegible]

* * * *

మదర్సా ఇ ఆయిజా

[illegible]

* * * *

మహబూబు కాలేజి, సికింద్రాబాదు

[illegible]

* * * *

వెస్లీ బాయిస్ హైస్కూలు

[illegible]

(మిగతా ... మరల ప్రచురింపబడును)

* * * * *

ముఫీదుల్ అనాం హైస్కూలు

[illegible] రెండవ [illegible] రెండవ [illegible] రెండవ [illegible] రెండవ [illegible] మహబూబ్ [illegible] మహమ్మద్ [illegible] మహమ్మదు [illegible]

* * * *

నూతన విద్యాలయ హైస్కూలు, గుల్బర్గా

[illegible]

* * * *

యస్. పి. జి. హైస్కూలు సికింద్రాబాదు

[illegible] నరసింహ రెండవ [illegible]

* * *

సెయింటు పాట్రిక్ హైస్కూలు

[illegible]

* * *

ప్రకటన

మింజానిబ్ ఎం. తిర్మలాచారి వకీలు హైకోర్టు సా॥ [illegible] పర్గాన్ జలకరింపగర్ [illegible] లిఖితం [illegible] సాల.

బనాం మునసమ్మా నీతుం చిదిరాల వెంకటమ్మ బేవ చిదిరాల రాంరెడ్డి సా॥ జూకల్-తా॥ పర్గాల్ వీరు కన్నకుమార్తె అయిన మునసమ్మాతు రావుల వెంకటనర్సమ్మ [illegible] రావుల కేశవరెడ్డి [illegible] బిడ్డగా వారుడు (దహతుుడు) అయిన రావుల రాంరెడ్డి వ॥ కేశవరెడ్డి జూకల్‌ను [illegible] [illegible] తొలగడము [illegible] మహారూ చేయ తలచి మీ భర్త అయిన రాంరెడ్డి గారిపేర వుండబడిన యావదాస్తికి మీరునా [illegible] పతేదార అయిన [illegible] మొదలగువాటితో యిదివరకు ముంతఖల్ చేసిన ను యిప్పుడు చేయుచున్నను ముందు చేయబోయినను మీకు అధికారంలేనందున అట్టిముంతఖల్ బాతిల్ కాగలదు. కాబట్టి ముంతఖల్ చేయకూడదు.

౧ యిందులో వక్రప్రతి గోవింకారి నరుస్తోజి వ॥ సుమలంగా॥ జూకల్ కు వ్రాయించేదియేమనగా॥ అధికారములేని చిదిరాల వెంకటమ్మతో [illegible] మయిన స్థిరచరాస్తి కొనడమునకు సాహసించకూడదు అని నునుయిందుగా తెలుపబడినది.

౧ వక్రప్రతి గోల్కొండ, రయ్యత్ పత్రికలకు ప్రకటించుకొరకు పంపనయినది. యెవరయినను పనరు వెంకటమ్మ స్థిరచరాస్తి విక్రయించిన కొన్నవారు నష్టమును తామే భరించగలరు. కావున కొనుటకు ప్రయత్నింపకూడదు.

ఈరానీ బెలోచీసుదొంగలు పట్టుబడుట

నగరరక్షక శాఖవారు ఈరానీ బెలోచీల జట్టును పట్టినారని అంగలో వటుగుచున్నారని తెలియుచున్నది.

సంపూర్ణ ఫౌజ్దారీ శాసనము

శాసనసభ ప్రత్యేకోపసంఘ తీర్మానము

[illegible] ప్రత్యేకోపసంఘము యొకటి [illegible] యావరజంగ బహాదర్ రాజాబహాదర్ పండిత్ [illegible] నవాబ్ [illegible] నవాబ్ [illegible] బహాదర్ గార్లు ప్రత్యేకోపసంఘము సంపూర్ణ ఫౌజ్దారీ శాసన మేర్పరచుటకు చిత్తుతీర్మానములు చేసినారు. [illegible] చట్టముగా ఏర్పరచబడును.

హైకోర్టు [illegible] అనుజ్ఞ

మ. ఘ. వ. ప్రభుత్వమువారి [illegible] కార్యాలయముల [illegible] హైకోర్టువకీలను [illegible] హైకోర్టువకీలనుకొనుటకు హైదరాబాదు [illegible] కార్యాలయమునుండి ఆజ్ఞ [illegible]

శ్రీరాణీగారి ప్రయాణము

రానోపుభకవారము [illegible] శ్రీరాణీగారు [illegible] వెళ్లెదరని తెలిసినది.

కీ. శే. రావుబహద్దరు రామునిపిళ్లయ్యగారు

[illegible] పరలోకప్రాప్తిము నాచరణించిరి వీరికి ముగ్గురుకుమాళ్లు యిద్దరుకుమార్తెలును వుండిరి వీరు వైశ్యకులమునకు నగర [illegible]

పురోద్యానము మసీదు

[illegible] వారము [illegible] అబ్దుల్ ఖాదరుఅనువారు [illegible] సద్యోనము మసీదు [illegible] ప్రతిష్ఠ [illegible] శుక్రవారము నాడు [illegible] జరుగును.

ఆట్ హోం

[illegible] వారము నాడు [illegible] గొప్పవిందు జరిగినది.

బేగము ముకర్రము న్సాలా

[illegible] నాడు [illegible] యినది. [illegible] భూస్థాపన జరిగినది.

సాలార్ జంగుగారి రాక

[illegible] ముకరము నూలా గారి మరణవార్త [illegible] మంగళవారమునాడు వచ్చిరి.

క్రొత్త మహాసభ కార్యాలయము

[illegible] సమాచారశాఖల [illegible] పరిశీలించుటకు [illegible] మహాసభ [illegible] కార్యాలయము [illegible] యోచనలో నున్నది.

ఔదార్యము

[illegible]

శ్రీ యువరాజు గారి ప్రయాణము

[illegible] వారము [illegible] యువరాజు [illegible] వెళ్ళిరి. మ. ఘ. వ. [illegible] ఏర్పాటులు బాగుగా చేయబడినవి. జనులకు [illegible] అగపడెను.

ప్రాప్తము గారు

[illegible] ఔరంగాబాదునుండి [illegible] తిరిగివచ్చిరి.

ప్రథమ చికిత్సానిలయము

[illegible] హైదరాబాదు [illegible] సమాచారము [illegible] చికిత్సా [illegible] స్థాపించిరి [illegible] చికిత్స [illegible] గంటలవరకు [illegible] కంపెనీ [illegible]

ముసుకు వేసుకొనిన దొంగది

[illegible] నగలు దొంగిలించు [illegible] ముసుకు (బురఖా) వేసుకొనిన [illegible] విచారించగా, [illegible] దొంగ [illegible] ఇంత [illegible] ముసుకు వేసుకొనునట! [illegible] బురఖా వేసుకొనునట! [illegible] నగలు [illegible] బురఖాము [illegible] ముసుకు [illegible] నగలదొంగిలించుకొనిపోవునట!!!

గోలకొండ టాయిలెట్, వాషింగ్ సబ్బుల ప్రకటన

ఇప్పుడు సాధారణముగా మీరిచ్చు వెలకంటె తక్కువవెలకు మంచిటాయిలెట్ సబ్బులును, వాషింగుసబ్బులును దొరకును.

గొప్పఫ్యాక్టరీలలో తయారుచేయబడినగోలకొండసబ్బులలో మీరిచ్చు వెలకు తగినంతవిలువయున్న, మీరు యెప్పుడుగాని కోరినంత గొప్పగుణమున్న కలవు

మీరుడీలరును చందనము, రోజా, లావెండరు, టర్కిష్ బాత్, వాషింగుసబ్బులలో గోలకొండసబ్బును వాడవలసినదని కోరుచున్నాము మీరిచ్చు వెలకు నీకెటువంటిసబ్బు దొరకునో అప్పుడుచూడుము.

గోలకొండటాయిలెట్, వాషింగ్ సబ్బులు

హైదరాబాదుసబ్బుకార్ఖానాలో చేయబడినవి;

పూర్తిగా స్వదేశీ

[illegible]

నిజాంరాష్ట్రమున్నూరుకాపు మహాసభ బహిరంగలేఖ ఖండన

—

వచ్చే ఫాల్గుణ బ॥ చతుర్దశి అమావాస్యల కు నిజాంరాష్ట్రియమున్నూరుకాపుమహాసభ జరుగుతుందని పత్రికలలో ప్రకటించారు. దానికి వ్యతిరేకంగా గౌలిగూడ కాపుసంఘానికి ప్రెసిడెంటుగారు శ్రీ కామిశెట్టి నారాయణస్వామిగారు బహిరంగలేఖను బయల్దేరదీశారు. అందులో ఆంధ్రజాతి ఉద్ధారకులైన మ. రా. శ్రీ మాడపాటి హనుమంతరావుగారిపైన దాడి గోలకొండ పత్రికలో జరుగబోయే ము॥ కా॥ మహాసభ చెడకుండా కొనసాగించుకుంటె మున్నూరుసంఘం బాగుపడుతుందనే మంచివుద్దేశంతో మున్నూరు కాపుకులంవారందరికీ మిక్కిలి హెచ్చరిక కలిగిస్తూ కొన్నిముక్కలు శ్రీ హనుమంతరావుగారు వ్రాశారు. వాటిలో వుండే తప్పేవిటో తిరిగి ఒక్కసారి చదువరులు బాగా చూడండి.

నిజాము రాష్ట్రములోని ఆంధ్రులమగు మనము వృద్ధిమార్గమున చాలవెనుకబడి మనలోని యన్ని కులముల వారును ముందడుగు వేసి సమిష్టిజాతిని బలపరుపవలయునని ఇటీవలనే మన ఆదిహిందూ సోదరులు కందూరునందు సమావేశమై తమ మహాసభను జయప్రదంగా నిర్వహించిరి. సభ ఆదిహిందువులదేయైనను ఆంధ్రసోదరులు పలువురు ఇతరకులములవారును వీరిసభలో పాల్గొని సంతసించిరి. ఏల ఒకకులము వారియభివృద్ధియనగా ఆంధ్రజాతియొక్క ఏకభాగమభివృద్ధి కనుకనే మున్నూరుకాపు సోదరుల మహాసభ జయప్రదముగా జరుగవలయునని తదితరులగు ఆంధ్రులందరు ఎదురుచూచుచుండుటనిక్కము. అని వారు రాసింది, పై ముక్కలు మున్నూరుకాపులకే కాకుండ ఆంధ్రులమగు మనకందరికి ఎంత ప్రోత్సాహం కలిగిస్తున్నాయో గమనించాలి. ఆ ఉత్సాహ వాక్యాలు కా॥ నా॥ స్వామిగారికి మోసవాక్యాలుగా తోచాయి. చదివి వాటిఅర్థం తెలుసుకోలేకనా? అట్లైతే ఏ పెద్దలదగ్గరికైనాపోయి అర్థం చెప్పమంటే చెప్తారు. అట్లా వాటిఅర్థం తెలుసుకొని ఏమయినా మంచిచెడ్డలుంటే అవగాలిగాని చేతికివచ్చినట్లెల్లా వ్రాయుటం ఎంత అనర్థకం-

శ్రీయుత హనుమంతరావు వాక్యాలని కా॥ నా॥ స్వామిగారు కొటేషన్లలో పెట్టి యుదహరించారు- ఆ వాక్యాలు క్రింద చూడండి- "ఇటీవల జరిగిన ఆదిహిందూ మహాసభలో ఆదిహిందువులేకాక అన్యులగువారు చాలామంది కలసి పనిచేసిరనియు అట్లే యీ మున్నూరుకాపు మహాసభయందుగూడ జాత్యేతరులు సహితము తోడ్పడవచ్చుననియు" అను యీ వాక్యాలు హనుమంతరావుగారి వాక్యాలేనా? వీటిలో ఉండే అర్థం వారి వాక్యాలలో ఏమయినవుందా? పోలికైనా వుందా? ఎంత అన్యాయమో సాహసమో చూడండి- అట్లా హనుమంతరావుగారు రాసింది ఎందుకట. తాము తిరుపతిస్ట్లి వారును జరుగబోవు మున్నూరుకాపు మహాసభలో శ్రీయుత బొజ్జం నరసింహులుగారికి సహాయము గ పనిచేయు నుద్దేశంతో సందు కల్పించుచున్నారు- ఇవన్నీ ఆదిహిందూ సభనుతమ సభతో పోలుస్తు॥ అటెలనిగూడ వ్రాశారట- అంతటితో ఆగకుండా తమతో పాటు వీరినందరును ఆదిహిందూ ల్లతో కల్పోలవి వృద్ధేశములు తీర్మానాలలో ఇదికూడా వారితీర్మానంలోయివుండవచ్చునటలువని వీరంటూనికిపోతే పరిహాసింపబడ తారట- ఇట్లా అక్కసంగా శ్రీయుత హనుమంతరావు గారి వాక్యాలలో తప్పుడర్థంతీసి పుర్రెకుపోయినట్లల్లా రాసి, ఆంధ్రజాతి సమ్మేళనం అభివృద్ధులకై రాత్రులంబవగళ్లనక ఏకదీక్షతో, త్రికరణశుద్ధితో నిజాంరాష్ట్ర ఆంధ్రజన కేంద్రసంఘ సెక్రటరిపదవి పొంది, ఎన్నో యేండ్లనుండి పనిచేస్తూ అజ్ఞానంలో వున్న నిజాం దేశం ఆంధ్రులను మేల్కొల్పి, అభివృద్ధికై ఎన్నో మార్గాలు ఆంధ్రులకు చెప్పుతూ, సభలు సమావేశాలు, సమితులు, సంఘాలు, విద్య, స్త్రీవిద్య మొదలైనవాటిరుచి ఆంధ్రులందరకు కలిగించి, ఎంతో అభివృద్ధికి ఆంధ్రజాతిని తెచ్చియింకా శక్త్యంతా ధారపోస్తువున్న శ్రీయుత మాడపాటి హనుమంతరావుగారిని యిట్లా తిరస్కరించి నిందారోపణాలు చేయుడం మన ఆంధ్ర సోదరులందరికి మిక్కిలి పరితాపం కలిగిస్తుంది. శ్రీ హనుమంతరావుగారి ఆశయం కాస్త అయినా కా॥ నా॥ స్వామిగారికి తెలిసేయుంటే నిందగా రాస్తారా చదువరులు ఆలోచించండి

శ్రీయుత హనుమంతరావుగారు మన దేశంలో నేకాకుండా దక్షిణహిందూ దేశంలో ఆంధ్రపరగణాలన్నింటిలోనూ, నిజాంరాష్ట్రాంధ్రులను జాతులకు మాత్రం అన్నివిధాల బాగుచేసే వారిలో ఉత్తమోత్తములని వర్ణనమాత్రమేకాక, వారి సేవను పట్టి కీర్తి తెచ్చుకున్నవారని మన ఆంధ్రజాతికి తెలియదా జగమెరిగిన బాపనికి జంధెము కావలెనా? ఏన్నేండ్లకితమునుండో బొంబాయినుండి బయలుదేరుతూన్న తెలుగుసమాచార్ పత్రిక ఎన్నోయేండ్లక్రిందట హనుమంతరావుగారి విషయంతో వ్రాసిన వాక్యాలు చూడదగినవి:—

"ప్రతి తెగయు తనపని తానుచేసికొనిన చో మొత్తము మీద ఆంధ్రసంఘమంతయు ఒడిదుడుకులు లేకసమమైన అభివృద్ధి నిగాంచునని వారిదృఢవిశ్వాసము. కాబట్టి వారు రెడ్లు, ముత్తరాచు మున్నూరువారు, యాదవులు, నిమ్నజాతులు మొదలగు వివిధ తెగలవారివృద్ధియందు యొక్కవ ఆదరముగల్గి వారందరిసమస్యలను తమ సమస్యలనుగా చూచుకొనుచుందురు."

పై వాక్యాలు శ్రీవారి సమ్మకాన్ని అని కులములయొక్క సేవాపరత్వాన్ని చెప్పక చెప్పుతున్నాయా లేవా? అన్నేండ్లనాడు తెలుగుసమాచార్ వ్రాసినదానికి రుజూగా మొన్న గోలుకొండపత్రికలో శ్రీవారు రాసిన — "నిజాము రాష్ట్రములోని ఆంధ్రులమగు మనము వృద్ధిమార్గమున చాలవెనుకబడి, మనలోని అన్ని కులముల వారును ముందడుగు వేసి సమిష్టిజాతిని బలపరుపవలయును" అనే వాక్యం యెంత దాఖలా గావుంచో చదువరులు చూడండి. ఇంకేమి తెలుగుసమాచార్ రాసిందో చూడండి.

"ఈ సంఘములను తనికిచేయుటకును ఒకదానితో నొకటి అనుకూలముగానుండి పనిజేయునట్లు చూచుటకును ౧౯౨౨లో ఒక కేంద్రసంఘముకూడ యేర్పరచబడినది. ఆంధ్రులందరును వారే అంతముఖ్యమైనపనిచేయుటకు అందరికంటె యెక్కువ తగినవారని తలచి వారి నే నిజాంరాష్ట్రాంధ్రజన కేంద్రసంఘమునకు కార్యదర్శినిగా నెన్నుకొనినారు. వారాపని విశ్వాసముతోను గొప్ప త్యాగముతోను జయప్రదముగ నెరవేర్చుచున్నారు

వారిని అధ్యక్షునిగాని, ఉపన్యాసకునిగాని సహాయము కోరని యే సభయు, హైదరాబాదులో ఆంధ్రులచేగాని ఆంధ్రేతరులచేగాని జరుపబడి యుండలేదు- హైదరాబాదులో నలుగురు కలిసి యేర్పరచిన యే సంస్థగాని వారిసలహానుగాని నాయకత్వమునుగాని కోరకపోలేదు."

పై వాక్యాలు శ్రీ హనుమంతరావుగారు చేసే పనినితన్నదున్నట్టుగా యథార్థంగా తెల్పినవి కావా అని మొదలైన చెప్ప సాహసిస్తారా? అంతవరకు వారి సలహాలేక మన దేశంలో యేసంఘమైనా, పనిచేసి వృద్ధిలోకి వచ్చిందా? పిలువని పేరంటానికి శ్రీవారు పోతే పరిహాసింపబడతారట ఎంత ఆలోచనచేసి రాశారో ఆలోచించండి. ఇవ్వాళానివ్వాళ ఎన్నేండ్లనుండో శ్రీవారి చుట్టు మున్నూరుకాపు సోదరులందరు ఎన్నెన్నిసార్లో తిరిగి ఇండ్లకు వారి వారి సమాజాలకు తీసుకపోయి, సభలు చేసి, తమసంఘాన్ని మంచితోవకు తీసుకవచ్చే మార్గాలు చెప్పమని ప్రార్థించి, వారిసలహాలు తీసుకొని ఇంత వాక సకల కార్యాలు నడుపుకొని వారిని యెంతో గౌరవిస్తూ చివరకు కష్టాలన్ని గట్టెక్కి మహాసభ మూలకంగా సంఘం బాగుపడే రోజులు దగ్గర వచ్చేటప్పటికి శ్రీయుత కా. నా. స్వామి స్వబుద్ధో పరబుద్ధో తెలియదు పైవిధిగా శ్రీ మా. హ. రావుగారిపైన నీలాపవాదలు వేసి అనేక తప్పులు వ్రాతలు రాస్తే నష్టంయెవరిది తాటాకు తెప్పెట్లకు కుందేళ్లు బెదురునా? పేన్నిటకుయిండ్లు కాల్తాయా? శ్రీ హనుమంతరావుగారియొక్కయు వారి అనుభవుల యొక్క సహాయం ఆలోచనాలేందే మున్నూరుకాపు జాతి వారు పైకివస్తారా! మహాసభచేయుగలరా?

శ్రీవారు సందు కల్గించుకున్నారట సందిస్తే నే కల్గించుకొంటున్నారుగాని లేందే కల్గించుకుంటారా మెవరైనా? లేందికలిగించుకుంటే శ్రీవారికి వచ్చే స్వలాభము ఏమైనవుందా? ఆలోచనలేని వ్రాతలకు యింతవిమర్శ చేయుటయే నాదితప్పు

మున్నూరుకాపుసంఘం అన్ని జాతీ సంఘాలకంటె యీ రాష్ట్రంలో యెక్కువసంఖ్య గలది. అట్టిజాతి బాగుపడ్డదంటే రాష్ట్రంలో సుమారుచాలభాగము ఆంధ్రజాతి అభివృద్ధికి వచ్చిందన్నమాటే. దానిని పైకితీస్కరావడానికి ప్రయత్నాలు జరిగీజరిగీ ఇంతకాలానికి శ్రీయుత బొజ్జం నరసింలుగారు తమ పనులు, వ్యాపారం సంపాదన అంత వదలిపెట్టి స్వజాతిని ఉద్ధారణ చేయాలని పట్టుపట్టి మహాసభకు తారీఖులు వగయిరాలను యేర్పాటుచేసి కాత్రింబగళ్లు వాలంటీర్లతో కూడా తిరిగి పనిచేస్తూ ఎట్లైనా అందరికులసోదరులకు అయిక్యత్యం కలిగించి మంచిమార్గాన పెట్టవలెనని సకల యత్నములు చేస్తుంటె శ్రీ కామిశెట్టి నారాయణ స్వామిగారు వారిమీద ఏమేమో కల్పనా కథలు కల్పించి వారి సెక్రటరీషిప్‌కే పనికిరారని మళ్ళీ అంతరంగసభ చేయాలనీ, సెక్రటరీని ఏర్పాటుచేయాలని వ్రాస్తూ అంతటితో పోనీకుండా వారిపైన చాలా అపనిందలు వేసి చానా బదలాము చేశారు. ఎన్నేండ్లనుండో కులమువారు ఎన్నిసార్లో కలిసినప్పుడల్లా శ్రీయుత బొజ్జం నరసింలుగారే సెక్రటరీపనికి తగివున్నారని దస్కతులు చేసినకాగితాలు లెక్కలేనన్ని కార్యాలయములో వున్నాయి. అడిగే దిక్కు తెలుసుకునే దిక్కువుంటే అన్నిచూపిస్తాను అసిలేక యేదీలేక మహాసభను మొకటికే లేకుండా చేయాలనిబుద్ధితో స్వకులసేవా దురంధరుడు బుద్ధిశాలియైన శ్రీ బొజ్జం నరసింలుగారిని తూలనాడితే ఫలంయేమి? సంఘం బాగుపడుతుందేమో యని దుఃఖమా! శ్రీయుత బొజ్జ నరసింలుగారివద్ద వున్న ఫైలు చూస్తే కా. నా. స్వామిగారు నిస్సమాధానులకు దురు అని ధైర్యంగా చెప్తాను.

అందుచేత పిచ్చిపిచ్చి పోకిళ్ళను పోకుండా మన వున్న తప్పుకొని కులసోదరులందరూ కూడి తలో చెయ్యి వేసి మహాసభను తప్పక జరిగే యత్నంచేస్తే మీకు బాగు, ఆంధ్రులందరికి మరింత సంతోషం, ఇట్లా అని కా॥ నా॥ స్వామి మొదలైనవారిని పలుమార్లు వేడుకొనుచున్నాము.

ఇట్లు,

ఒక ఆంధ్రుడు.

గోలకొండపత్రిక
(శ్రీయువనామ సం॥ వైశాఖ బ॥ ౧౦॥
సోమవారము

నిజాం రాష్ట్ర

మున్నూరుకాపు మహాసభ

మున్నూరుకాపుజనులసమిష్టి యోగ, క్షేమములకు సంబంధించిన విషయములనుగూర్చి ఆలోచించుటకై త్వరలో సమావేశము కానున్న నిజాంరాష్ట్ర మున్నూరుకాపుమహాసభయెడ కొందరు అకులస్థులమనుకొనువారే ద్వేషమును వెడల గ్రక్కుచున్నారని వినుటకు మాకు చాలవిచారము కలుగుచున్నది వారిచే చేయబడినవని మాదృష్టికి తేబడిన ఆక్షేపణలను విమర్శించిచూడగా, అవి అతి దుర్బలములుగనుండుటచే—ఈ దార కులాభిమానమునుమించిన స్వార్థము ప్రధానముగాగలవారిచే చేయబడినట్లు కన్పించుచున్నది

మొదలుపెట్టగానే మొదటిఆక్షేపణ మహాసభయొక్క పేరును గూర్చినది. ఇదివారతదే మున్నూరుకాపు మహాసభఅనుపేరుతో కాపు, తోటబలిజె, మున్నూరుకాపులను సమావేశపరచుటయనాక్షేపణచేయువారికినచ్చలేదు. ఒకకులములోనివారైనను యిన్ని సంఘములవారును యేకనామముతో వ్యవహరించునంతవరకు ఒక్క మున్నూరుకాపుమహాసభయనుపేరుతోనే తక్కినసంఘములవారిని ఒకచో సమావేశపరచ వీలులేదనియు, అన్నిసంఘములవారలకు సమ్మతమగునామమువనే మహాసభను సమావేశపరచుటయుక్తమనియు వీరనుచున్నారు. కాని అన్నికులములవారిఅనుమతిని సంపాదించుటయెట్లు?

పత్రికలలో ప్రకటించుటకుపూర్వమే రాష్ట్రముందలి అన్నిజిల్లాలలోని కులపెద్దలు, లేనిచో హైదరాబాదు సికిందరాబాదు పట్టణములలోని వివిధవాడలయందలి కులపెద్దలు నొకచో సమావేశమై మహాసభజరుపుటకు సంబంధించిన వివిధవిషయములనుగూర్చి ఆలోచించుటచే అన్నిసంఘములవారలకు సమ్మతమైనమార్గము పరిష్కారమగునని కొందరుసూచించినారు. ఈపద్ధతి క్రొత్తదికాదు. ఇంతకుపూర్వమిట్టి అంతరంగికసభలనేకములుజరిగియున్నవి. ఇప్పటికి నాలుగైదు సంవత్సరములక్రింద తోటబలిజ సంఘముపేర రెండుసభలు సమావేశపరచబడియుండుటయు అందు నానాసంఘభేదములనుమాని ఒక్కసంఘముగా వ్యవహరించుటమంచిదని తీర్మానించుకొనబడియుండుటయు యీసందర్భమున జ్ఞప్తిచేయవచ్చును. ఈ తీర్మానానుసారము యాకత్పుర, నాగులింగంపల్లి, మలక్పేట, బాదర్ఘాటు, గౌలీపుర, రాంకోటి మొదలగుప్రాంతములలో అభిప్రాయములుగైకొనగా, అధికసంఖ్యాకులగు కులస్థులు మున్నూరుకాపు పేరునకు ఒప్పుకొన్నటుల యిదివరకేజరిగినదే. కాని మున్నూరు [illegible] యొప్పదనివారిఅసంతృప్తి మాత్రము [illegible]

